S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 | సంచిక : 251 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 20, మే 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

# వాళ్లు జైల్లో పెడితే.. మేం నీళ్లిస్తున్నాం

- గిరిజనులకు సాగునీరందిస్తున్న ఘనత మా ప్రభుత్వానిదే
- నాడు వరి వేస్తే ఉరి అన్నారు.. మేం సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నాం
- 100 రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలోని రైతులందరికీ సోలార్ పంపులు
- 'ఇందిర సౌర గిరి జల వికాసం' ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**మే 18, సమయం న్యూస్, మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్:** పోడు భూముల కోసం పోరాటం చేసిన గిరిజనులను జైల్లో పెట్టిన చరిత్ర గత ప్రభుత్వానిదైతే.. ఆ భూముల్లో బోర్లు వేసి సౌర విద్యుత్‌తో సాగునీరు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వరి వేస్తే ఉరి అని గత సర్కారు అంటే.. అదే రైతన్న సన్నధాన్యం పండించేలా చేసి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తూ కడుపు నింపుతున్నామన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాచారంలో జలంధర్ అనే గ్రామస్థుడు నిర్మించిన సీతారామాంజనేయ ఆలయంలో ముఖ్యమంత్రి,

తరువాయి 2లో



## ప్రతి కుటుంబానికీ ఆరోగ్య బీమా!

- ఏపీఎల్ కుటుంబాలకూ వర్తింపు!
- ఆర్థిక శాఖకు చేరిన ఆరోగ్య ముసాయిదా
- ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు

**మే 19, సమయం న్యూస్, అమరావతి :** ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు (ఆరోగ్యశ్రీ) సేవలను బీమా విధానంలో అమలుచేసేందుకు

తరువాయి 2లో



## ప్రజల జీవితాల్ని మెరుగుపరచాలనే మీ తపన స్ఫూర్తిదాయకం



- మన కృషి భారత్‌తో పాటు అల్ప, మధ్యాదాయ దేశాలకూ ఉపయోగకరం
- భవిష్యత్తులో నేను ఏపీలో పర్యటించే నాటికి అద్భుతమైన ఫలితాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబును అభినందిస్తూ బిల్‌గేట్స్ లేఖ

**మే 19, సమయం న్యూస్, అమరావతి:** ఆధునిక సాంకేతికత, నూతన ఆవిష్కరణలతో పాలనను

తరువాయి 2లో

## మిస్ వరల్డ్ క్వార్టర్ ఫైనల్స్‌కు 48 మంది

- నేడు, రేపు టీహబ్‌లో కార్యక్రమాలు

**మే 19, సమయం న్యూస్, హైదరాబాద్:** హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రపంచ సుందరి పోటీలు కీలక ఘట్టానికి చేరుకుంటున్నాయి. 109 దేశాల భామలు మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకునేందుకు పోటీపడుతుండగా.. అమెరికా కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియాఓషియానా కాంటినెంటల్ క్లస్టర్ల నుంచి వివిధ అంశాల వారీగా ఎంపిక ప్రక్రియ మొదలైంది. సోమవారం నిర్వహించిన టాలెంట్ కాంపిటిషన్ సెకండ్ రౌండ్ నుంచి క్వార్టర్ ఫైనల్స్‌కు 48 మందిని ఎంపిక చేశారు. ఇంకా ఈ విభాగంలో నేపాల్, హైతీ, ఇండోనేసియా సుందరీమణులు ప్రతిభను నిరూపించుకోవాల్సి

తరువాయి 2లో





## రూల్స్ పాటించరు.. చలాన్ చెల్లించరు

- ఎడాపెడా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన
- గత ఏడాదిలో దేశవ్యాప్తంగా రూ.12,000 కోట్ల చలాన్ల జారీ
- అందులో రూ.9,000 కోట్ల పెనాల్టీ పెండింగ్
- కఠిన చర్యలే పరిష్కారం
- కార్స్ 24 'చలాన్ రిపోర్టు' వెల్లడి

**మే 19, సమయం న్యూస్, హైదరాబాద్:** వాహనాల సంఖ్య ఏటేటా పెరిగిపోతోంది. అంతకు మించి ట్రాఫిక్ నేరాలూ పెరిగిపోతున్నాయి. వాహన యజమానులు, డ్రైవర్లు... ఎడాపెడా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధిస్తున్నా పట్టించుకోవటం లేదు. వేస్తే వేసుకోండి... అనే ధోరణితో చలాన్లు చెల్లించకుండా మళ్లీ అవే తప్పులు చేస్తూ రోడ్లపై తిరుగుతున్నారు. ఆటోమొబైల్ రంగానికి చెందిన కార్స్ 24 అనే టెక్నాలజీ సంస్థ ఈ పరిస్థితిపై సర్వే చేసి 'చలాన్ రిపోర్టు' అనే నివేదికను రూపొందించింది. ఇందులోని వివరాల ప్రకారం.. గత ఏడాదిలో దేశవ్యాప్తంగా వాహనాలు/డ్రైవర్లకు ట్రాఫిక్

తరువాయి 2లో

## 5 లక్షల మందికి 'యువవికాసం'




- జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ
- నెలకు రూ.2 వేల కోట్లు ఖర్చుచేయనున్న ప్రభుత్వం
- 3 నెలల్లో యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని లక్ష్యం

2లో

## బియ్యం కార్డు కావాలంటే పెళ్లి కార్డు తేవాలంట

- మార్పు చేర్పులకు సతాయింపులెన్నో
- పేరు తొలగించాలన్నా.. వయసు సరిదిద్దాలన్నా కష్టాలే
- నిబంధనల కొర్రీలు.. సర్వర్ పనిచేయక తిప్పలు

**మే 19, సమయం న్యూస్, అమరావతి:** వాళ్లేమీ కొత్త కార్డులు అడగడం లేదు.. ఉన్న కార్డులోనే చిన్నచిన్న సవరణలు కోరుతున్నారు. దీనివల్ల ప్రభుత్వంపై పడే భారమేమీ ఉండదు. ఆధార్

తరువాయి 2లో



# వాళ్లు జైల్లో పెడితే.. మేం నీళ్లిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రులు పూజలు చేశారు. ఆ తర్వాత అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. ''ఎన్నికల వేళ ఎమ్మెల్యేగా వంశీకృష్ణను గెలిపించాలని కోరితే.. 50 వేలకుపైగా మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించారు.. ఇప్పుడు నా బాధ్యత మరింత పెరిగింది. అందుకే ఈ ప్రాంతం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించాను. అచ్చంపేట నియోజకవర్గంలో బోరుబావి ఉన్న రైతులందరికీ 100 రోజుల్లో సోలార్ విద్యుత్ యూనిట్లు, పంపు సెట్లు అందిస్తాం. వారి అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన సౌర విద్యుత్‌ను విక్రయించి నెలకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకుంటాం.



**పేదల గుండెల్లో ఇందిరమ్మ..**

తెల్లదొరలను తరిమేసి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించింది కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు 25 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంచింది. పాకిస్థాన్‌ను ఓడించి బంగ్లాదేశ్ ఏర్పాటుకు ఇందిరాగాంధీ చాకచక్యంగా వ్యవహరించారు. ప్రధాని అంటే ఎలా ఉండాలో తెలియజేశారు. పేదల గుండెల్లో.. తండాల్లో, పల్లెల్లో ఆమె కొలువై ఉన్నారు. అందుకే ఈ పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టాం.

**వరి వేస్తే ఉరి అన్నచోటే..**

అప్పటి ముఖ్యమంత్రి వరి వేస్తే ఉరి అన్నారు.. ఆయన మాత్రం ఫాంహౌస్‌లో 150 ఎకరాల్లో వరిధాన్యం పండించి క్వింటా రూ.4 వేలకు విక్రయించారు. మా ప్రభుత్వం సన్నధాన్యం పండించిన రైతుకు రూ.500 బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తోంది. రైతులు గత యాసంగిలో 1.56 కోట్ల టన్నులు, వానాకాలంలో 1.35 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. ఇప్పుడు ప్రతి నెలా 3.10 కోట్ల మందికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం. పేదలు మూడు పూటలా కడుపునిండా భోజనం చేస్తున్నారు.

**శ్ర అదానీ, అంబానీలతో మన ఆడబిడ్డల పోటీ..**

సౌర విద్యుత్ ఉత్పత్తి అంటే.. అదానీ, అంబానీలకే సాధ్యమని అందరూ అనుకునేవారు. కానీ, వారితోనే పోటీపడేలా మన ఆడబిడ్డల్ని తయారుచేస్తున్నాం. మహిళలు 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ఒప్పందాలు చేసుకున్నాం. వారిని పెట్రోల్ బంకులకు యజమానులను చేశాం. హైదరాబాద్‌లోని శిల్పారామం పక్కన మూడున్నర ఎకరాల్లో అతివలు వారి ఉత్పత్తులను విక్రయించేలా 106 స్టాళ్లు ఏర్పాటు చేశాం. రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నాం.

**దేశంలోనే నంబర్ వన్..**

నిత్యావసరాల ధరల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని కేంద్రమే చెప్పింది. శాంతిభద్రతల పరిరక్షణ, పన్నుల వసూలు, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో మొదటిస్థానంలో నిలిచాం. పాలమూరు వారికి పాలన చేతగాదని అవహేళన చేశారు. అయితే, మేం తట్ట, పార పనే కాదు.. పరిపాలన కూడా చేస్తామని ఏడాదిన్నరలోనే నిరూపించా'' అని సీఎం తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎంపీలు రవి, బలరాంనాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# రూల్స్ పాటించరు.. చలాన్ చెల్లించరు

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు 8 కోట్ల చలాన్లు విధించారు. ఈ చలాన్లపై చెల్లించాల్సిన పెనాల్టీ రూ.12,000 కోట్లు కాగా, ఇందులో చెల్లించని మొత్తం రూ.9,000 కోట్లు ఉండటం గమనార్హం. ఎన్ని ట్రాఫిక్ నిబంధనలు ఉన్నా, వాటిని పోలీసులు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నా వాటి ఉల్లంఘన మాత్రం ఆగటం లేదు. అధిక వేగం ప్రధానమైన నేరంగా వెల్లడైంది. చలాన్ పడితే పడిందిలే... అన్నట్లుగా ఎక్కువ మంది వ్యవహరిస్తున్నారు. ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించటం, ట్రాఫిక్ నేరాలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవటమే దీనికి పరిష్కారంగా కనిపిస్తోంది. ట్రాఫిక్ చలాన్లను చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలు, వాటి యజమానులు/ డ్రైవర్లకు లైసెన్సు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ) రద్దు చేయటం, వాహన బీమా ప్రీమియం పెంచటం, చట్టప్రకారం ఇతర చర్యలు తీసుకోవటం అవసరమని ఈ నివేదిక సూచించింది. ట్రాఫిక్ నేరాలకు పాల్పడటానికి వెనుకంజ వేసే పరిస్థితి కల్పించాలని పేర్కొంది.

**ప్రధానమైన ట్రాఫిక్ నేరాలు**

* అధిక వేగం
* హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించకుండా నడపడం
* ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయటం
* సిగ్నల్ జంపింగ్/రాంగ్ సైడ్ డ్రైవింగ్

**ట్రాఫిక్ నేరాలకు ప్రధాన కారణాలు**

* ఎంతో మంది వాహన యజమానులు, డ్రైవర్లు చలాన్లు వేస్తే వేయనీలే అనే నిర్లక్ష్య ధోరణితో ఉంటున్నారు.
* దాదాపు 60.3 శాతం మంది ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్నారు. 20.4 శాతం మంది చలాన్లకు భయపకుండా ట్రాఫిక్ నేరాలు చేస్తూనే ఉంటున్నారు.
* కొంత మంది డ్రైవర్లు ట్రాఫిక్ నేరాలకు పాల్పడినప్పటికీ ట్రాఫిక్ పోలీసులకు లంచం ఇచ్చి చలాన్లు పడకుండా తప్పించుకుంటున్నారు.
* చలాన్లు పడుతున్న వాహనాల్లో 55 శాతం కార్లు, ట్రక్కులు తదితర నాలుగు చక్రాల వాహనాలు కాగా, 45 శాతం ద్విచక్ర వాహనాలు ఉంటున్నాయి.

# 5 లక్షల మందికి 'యువవికాసం'

హైదరాబాద్: నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువవికాసం పథకం కింద తొలిఏడాది 5 లక్షల మందికి మంజూరుపత్రాలు జారీచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీటిని పంపిణీ చేయాలని, 3 నెలల్లో నెలకు రూ.2 వేల కోట్లు చొప్పున ఖర్చుచేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని భావిస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 25 నాటికి జిల్లా మంత్రుల అనుమతితో లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసేందుకు సంక్షేమశాఖలు సిద్ధమయ్యాయి.

**క్షేత్రస్థాయి పరిశీలన..**

ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16.20 లక్షల దరఖాస్తులొచ్చాయి. లక్ష్యం మేరకు ఇందులో దాదాపు 5 లక్షల మంది యువతకు గరిష్ఠంగా రూ.4 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయనున్నారు. యూనిట్ కేటగిరీలవారీగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం అంచనా వేసింది. రూ.లక్ష లోపు రుణాల కోసం నిర్దేశించిన లక్ష్యం కన్నా దరఖాస్తులు తక్కువగా, రూ.12 లక్షలు, రూ.24 లక్షల యూనిట్ల కేటగిరీ రుణాలకు భారీగా దరఖాస్తులు వచ్చినట్లు గుర్తించింది. ఉదాహరణకు ఎస్సీ కార్పొరేషన్ కింద రూ.24 లక్షల విలువైన యూనిట్లు 20 వేలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే.. దాదాపు 3.24 లక్షల మంది పోటీపడుతున్నారు. అలాగే బీసీ కార్పొరేషన్ కింద 22 వేల యూనిట్ల కోసం 6.66 లక్షల మంది, ఈబీసీల్లో 8 వేల యూనిట్ల కోసం 32 వేల మంది దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయి కమిటీలు పనిచేస్తున్నాయి.

**అనర్హులకు అడ్డుకట్ట..**

దరఖాస్తుదారుల్లో అనర్హులను తొలగించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. ఒకసారి సంక్షేమ కార్పొరేషన్ పరిధిలో లబ్ధి పొందినవారు ఐదేళ్లపాటు మరోసారి రుణం పొందేందుకు అనర్హులవుతారు. సంక్షేమ కార్పొరేషన్ల వద్ద ఉన్న డేటాబేస్‌తో దరఖాస్తులను పరిశీలించి అనర్హులను తొలగిస్తున్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ డేటాబేస్‌తో పరిశీలించి, సరైన ఖాతాలు ఇచ్చారా.. లేదా.. పరిశీలిస్తున్నారు. మండలాలు, జిల్లాలు, మున్సిపాలిటీలు, నగరపాలికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీల జనాభా ఆధారంగా యూనిట్ల ఖరారుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కుటుంబానికి ఒక్కరికే స్వయంఉపాధి పథకం మంజూరు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# బియ్యం కార్డు కావాలంటే పెళ్లి కార్డు తేవాలంట

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా.. ఓటీపీతో వెంటనే పూర్తి చేస్తే పేర్ల తొలగింపు లేదా జోడింపు వంటి సమస్య పరిష్కారమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా బియ్యం కార్డుదారుల సమస్యల్లో 80% పైగా ఇవే. కానీ అధికారులు మాత్రం వివాహ ధ్రువీకరణ పత్రాలో, విడాకుల పత్రాలో కావాలంటూ సతాయిస్తున్నారు. వివాహ పత్రాలు అవసరం లేదని ఉన్నతాధికారులు చెబుతున్నా.. దరఖాస్తు చేయడానికి వెళ్తే అవి కావాల్సిందేనని సిబ్బంది అంటున్నారు. చనిపోయిన వారి పేర్లు తప్పితే.. ఇతరులకు కార్డుల నుంచి తమ పేరు తొలగించుకునే అవకాశం లేదు. ఇలాంటి సమస్యలు బోలెడు.. ఈ నెల 7వ తేదీ నుంచి 3,48,399 దరఖాస్తులు అందాయి. వాటిలో 75% పేర్ల జోడింపు కోరుతూ వచ్చినవే. కానీ దానికీ సమస్యలు వెంటాడుతున్నాయి. వీటికి సర్వర్ మొరాయింపు తోడైంది.

**వివాహ ధ్రువీకరణ కావాల్సిందే**

పేదల్లో చాలామందికి వివాహ ధ్రువీకరణ పత్రాలుండవు. కానీ కొత్తగా పెళ్లయినవారు బియ్యం కార్డులో కుటుంబ సభ్యుడి పేరు చేర్చాలంటే.. వివాహ ధ్రువీకరణ కావాలంటున్నారు. దీంతో వారు కొత్తగా పెళ్లికార్డులు ప్రింటు చేయించుకుని, వాటిని పట్టుకుని సచివాలయాలకు పరుగులు తీస్తున్నారు. పెళ్లయిన 60 రోజుల్లోగా అయితే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. అంతకు మించితే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాలి. చాలామందికి పెళ్లయి ఎన్నో ఏళ్లు అవుతోంది. చలానాకు రూ.500.. కార్డు ప్రింటింగ్‌కు రూ.500, ఆపై ఖర్చులు రూ.34 వేల వరకు అవుతున్నాయి. దీనికితోడు విపరీతమైన జాప్యం అవుతోంది. ఈలోగా గడువు ముగుస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఉండే కల్యాణ మిత్రలను వైకాపా హయాంలో తొలగించడంతో ఇక్కట్లు మొదలయ్యాయి.

* వివాహ ధ్రువపత్రాలు అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే వివాహ నమోదు నంబరు, ఫొటో ఇస్తేనే దరఖాస్తు అప్‌లోడ్ అవుతోంది.
* కార్డులు విభజించుకోవాలంటే.. హౌస్‌హోల్డ్ నంబరు అడుగుతోంది. కొత్తగా ఇంటి నంబర్లు ఇవ్వకపోవడంతో చాలామంది నమోదు చేయలేకపోతున్నారు.

*** పేరు తొలగించుకోవాలన్నా తిప్పలే**

* సరిహద్దు జిల్లాల్లోని ఆడపిల్లలు కొందరు పెళ్లయ్యాక పొరుగు రాష్ట్రాలకు వెళ్తుంటారు. అక్కడ కార్డులో పేరు చేర్చాలని అడిగితే ఏపీలోని కార్డులో పేరు తొలగించుకుని రావాలని చెబుతున్నారు. ఇక్కడ అడిగితే చనిపోయినవారి పేర్లే తొలగిస్తామని అంటున్నారు. దీంతో వారికి అక్కడ కార్డులో చోటు దొరకట్లేదు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు, చిత్తూరు తదితర జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది.

*** హౌస్‌హోల్డ్ డేటా పాతదే.. విభజన కుదరదు**

వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామ/ వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగుల కుటుంబాల కార్డులను రద్దుచేశారు. వారంతా పేదలే అయినా పింఛన్లు, ఇతర పథకాలకూ దూరమయ్యారు. కొత్త కార్డులు ఇవ్వట్లేదు. కుటుంబ విభజన అవకాశం లేకపోవడమే దీనికి కారణం. ప్రస్తుతం రేషన్‌కార్డులు ఉన్నవారి కుటుంబాల్లోనే సభ్యుల విభజనకు అవకాశం ఇచ్చారు. కుటుంబ (హౌస్‌హోల్డ్ డేటా) విభజనకు కూడా ఎనేబుల్ చేయాలని పలువురు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

**వయసు మార్చాలన్నా కష్టమే**

కొంతమందికి పిల్లల వయసు 6 ఉంటే.. కార్డుల్లో 60 అని పొరపాటుగా పడింది. ఇలాంటివారు ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర ప్రయోజనాలకూ దూరమయ్యారు. కొన్నిచోట్ల ఆడవారిని మగవారిగా, మగవారిని ఆడవారిగానూ నమోదుచేశారు. ఇప్పుడివి మార్చాలంటే కుదరదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

*** ఒంటరి మహిళలకు దక్కని ప్రభుత్వ ప్రయోజనాలు**

50 ఏళ్లు పైబడిన వారు, పెళ్లయి పిల్లలు లేని వారే ఒంటరి మహిళల కింద దరఖాస్తు చేసేందుకు వీలుంటుంది. పిల్లలు ఉన్నా వారికి దూరంగా ఉంటున్న వారికి దరఖాస్తు చేసే అవకాశం ఉండడంలేదు. ఇలాంటి వారు పింఛను, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అందుకోలేకపోతున్నారు. భార్య, భర్త విడివిడిగా ఉంటున్నా వివాహ ధ్రువపత్రాలు కోరుతున్నారు. పత్రాల అవసరం లేకుండానే కార్డులిస్తామని ఇటీవల పౌరసరఫరాలశాఖ మంత్రి మనోహర్ చెప్పారు. కానీ అమలు కావడం లేదు.

## మిస్ వరల్డ్ క్వార్టర్ ఫైనల్స్‌కు 48 మంది

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్లు మిస్‌వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. ఇందులో ఎంపికైన వారూ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుతారు. టీ హబ్‌లో మంగళవారం, బుధవారం కాంటినెంటల్ ఫినాలేలు జరగనున్నాయి.

## ప్రతి కుటుంబానికీ ఆరోగ్య బీమా!

(మొదటిపేజీ తరువాయి)

అవసరమైన కసరత్తు కొలిక్కి వస్తోంది. బీమా విధానం అమలుపై వైద్య ఆరోగ్యశాఖ తయారుచేసిన ముసాయిదా ఇప్పుడు ఆర్థికశాఖ పరిశీలనలో ఉంది. దారిద్ర్య రేఖకు దిగువ.. ఎగువలతో (ఏపీఎల్, బీపీఎల్) సంబంధం లేకుండా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఉచితంగా వైద్య సేవలు అందించేలా ముసాయిదా రూపొందించారు. రాష్ట్రంలో 1.43 కోట్ల కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయి. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న 1920 లక్షల కుటుంబాల వారికి కూడా షరతులు ఏమీ లేకుండా బీమా పథకాన్ని వర్తింపజేస్తారు. ఏడాదికి రూ.2.5 లక్షల విలువగల వైద్య సేవలు ఉచితంగా బీమా సంస్థ ద్వారా అందుతాయి. ఆపైన చికిత్సకు (రూ.25 లక్షల వరకు) అయ్యే ఖర్చు (హైబ్రిడ్ విధానం)ను ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు భరించేలా ముసాయిదా రూపొందించారు. రాష్ట్రంలోని 26 జిల్లాలను రెండు జోన్లుగా విభజించి, టెండర్ల ద్వారా బీమా కంపెనీలను ఎంపికచేస్తారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా ప్రస్తుతం ఏడాదికి రూ.25 లక్షల విలువైన చికిత్స ఉచితంగా అర్హులైన రోగులకు అందుతోంది.

**'ఎన్‌హెచ్‌ఏ ఐటీ అప్లికేషన్' సూట్ వినియోగం!**

నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) ఐటీ అప్లికేషన్ సూట్‌ను ఎన్టీఆర్ వైద్యా సేవా ట్రస్టు ఉపయోగించనుంది. బీమా విధానంలోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తారు. 2007లో తయారుచేసిన సాఫ్ట్‌వేర్‌నే ప్రస్తుతం ట్రస్టు వినియోగించుకుంటోంది. ఆసుపత్రిలో రోగి చేరినప్పటి నుంచి డిశ్చార్జి అయ్యేవరకు, రోగ నిర్ధారణ పరీక్షల రిపోర్టులు, ఆసుపత్రుల నుంచి క్లెయిమ్స్ వచ్చినప్పుడు వాటిల్లోని అవకతవకలు వెంటనే గుర్తించేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఉపయోగపడనుంది. ఇప్పటికే ట్రస్ట్ పరిధిలో అందించే సేవల్లో అవకతవకలు జరిగితే గుర్తించేందుకు సామాజిక తనిఖీలు చేపట్టారు.

**ఇన్స్యూరెన్స్ కంపెనీల ద్వారా 2,250, ట్రస్టు పరిధిలో 770 చికిత్సలు**

ప్రస్తుతం 30 రకాల స్పెషాలిటీలతో కలిపి 3,257 రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వీటిని అలాగే కొనసాగిస్తున్నారు. అయితే బీమా విధానంలో 2,250, ట్రస్టు ద్వారా మిగిలిన 770 చికిత్సలు రోగులకు అందుతాయి. ట్రస్ట్ అందించే 770 చికిత్సలు అంత అవసరమైనవి కాకపోవడం.. అనవసర వ్యయాన్ని తగ్గించుకోవడంలో భాగంగా బీమా విధానంలో ఈ 770 చికిత్సలను చేర్చకుండా ట్రస్టు పరిధిలోనే ఉంచారు. 26 జిల్లాలను రెండు జోన్లుగా విభజించి, ఏడాది కాల పరిమితితో టెండరు ద్వారా బీమా కంపెనీలను ఎంపిక చేస్తారు. ఆ తరవాత రెండేళ్ల వరకు బీమా కంపెనీలకు రెన్యువల్‌తో అనుమతులు కొనసాగించాలని ముసాయిదాలో పేర్కొన్నారు. సంప్రదింపుల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతో టెండర్లు పిలుస్తారు.

## ప్రజల జీవితాల్ని మెరుగుపరచాలనే మీ తపన స్ఫూర్తిదాయకం

(మొదటిపేజీ తరువాయి)

బలోపేతం చేయడం, మరింత సులభతరంగా సేవల్ని అందించి ప్రజాజీవితాల్ని మెరుగుపరచాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు తపన, కృషి స్ఫూర్తిదాయకమని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, బిల్‌మెలిందా గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ కొనియాడారు. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి గేట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌కే కాక భారత్‌తో పాటు అల్ప, మధ్యాదాయ దేశాలకూ ఎంతో ఉపయోగపడనుందని తెలిపారు. కీలక రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తక్కువ ఖర్చుతో పరిష్కార మార్గాలు కనుగొనడం, ప్రజలకు సులభతరంగా ఆయా సేవల్ని అందించే అంశాలపై ఈ ఏడాది మార్చిలో దిల్లీ వేదికగా చంద్రబాబు, బిల్‌గేట్స్ చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇరువురి సమక్షంలో పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ నేపథ్యంలో సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని చంద్రబాబును అభినందిస్తూ ఇటీవల గేట్స్ లేఖ రాశారు. ''నేను భవిష్యత్తులో ఏపీలో పర్యటించే నాటికి ఈ ఒప్పందంలోని లక్ష్యాల్ని సాధించడం ద్వారా అద్భుతమైనఫలితాలు సాకారం కానున్నాయి. మెడ్‌టెక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి మీరు చూపుతున్న శ్రద్ధతో పేదలకు అత్యంత నాణ్యత కలిగిన పరికరాలు తక్కువ ధరకు అందుబాటులోకి వస్తాయి'' అని లేఖలో బిల్‌గేట్స్ పేర్కొన్నారు.

**ఆరోగ్య రంగం బలోపేతానికి మీ ప్రణాళికలు ఆసక్తికరం**

హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్, ఏఐ అసిస్టెడ్ క్లినికల్ డెసిషన్ మేకింగ్ ద్వారా ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయాలనే మీ ప్రణాళికలు ఆసక్తికరంగా అనిపించాయి. గర్భిణులు, చిన్నపిల్లల ఆరోగ్య రక్షణకు మల్టిపుల్ మైక్రోన్యూట్రియంట్ సప్లిమెంట్లు తదితరాలు ఎలా ఉపయోగపడతాయో చర్చించినందుకు ఆనందంగా ఉంది.

## ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధం: ఫోన్‌లో మాట్లాడుకున్న ట్రంప్, పుతిన్

మాస్కో: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దాదాపు 2 గంటలపైనే ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. ఇటీవలే టర్కీలో రెండు దేశాల మధ్య నేరుగా చర్చలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ''రష్యా ఒక శాంతి ఒప్పందం కోసం ఉక్రెయిన్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంది. అందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో అంగీకరించాము. అయితే శాంతి స్థాపనకు సంబంధించి పలు నియమాలు ఉన్నాయి. అందులో ఈ ఒప్పందం ఎప్పటికి జరగవచ్చో వంటి అంశాలు సైతం ఉన్నాయి'' అని రిపోర్టర్లతో పుతిన్ పేర్కొన్నారు. శాంతి స్థాపన పురోగతికి కాల్పుల విరమణ ఒప్పందం నిబంధనలు సైతం నిర్ణయించాల్సి ఉంటుందని పుతిన్ తెలిపారు. అందులో దాని వ్యవధి ఉంటుందన్నారు. మరోవైపు ఉక్రెయిన్, దాని మిత్రదేశాలు తక్షణమే 30 రోజుల పాటు కాల్పులు విరమణ చేయాలని రష్యాను కోరాయి. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలు ప్రారంభానికి మద్దతు ఇచ్చినందుకు ట్రంప్‌నకు పుతిన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. శాంతి స్థాపన పురోగతికి పలు సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ రష్యా నిబద్ధతను ట్రంప్ అంగీకరించినట్లు పుతిన్ తెలిపారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య చర్చలు సరైన దిశలోనే సాగుతున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే శాంతి స్థాపన అనేది సంఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించడంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇరుదేశాల్లో శాంతి కోసం ఉత్తమమైన మార్గాలను వెతకడం ప్రస్తుతం ముఖ్యమని పేర్కొన్నారు.

# ఐదువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు 10వేల దరఖాస్తులు

* ఈనెల 26 నుంచి 2నెలల పాటు సర్వే ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ
* రెండు రోజుల్లో మూడు గ్రామాల్లో విలేజ్ మ్యాప్‌ల డిజిటలైజేషన్ కు శ్రీకారం
* రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ మే 19( సమయం న్యూస్): రాష్ట్రంలో భూపరిపాలనను మరింత మెరుగుపరచడానికి ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందించడం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జతపరచడం తప్పనిసరి చేశామని ఈ విధానాన్ని వీలైనంత త్వరగా అమలులోకి తీసుకురావడానికి పెద్దసంఖ్యలో సర్వేయర్ల అవసరాన్ని గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకోసం ఐదువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకానికి ఈ నెల 17వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానించగా 10,031 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంపై సోమవారం నాడు మంత్రి గారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 26వ తేదీ నుంచి గచ్చిబౌలి లోని సర్వే ట్రైనింగ్ అకాడమీ ( TALIM) లో రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు భూ వివాదాలను పరిష్కరించాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**డిజిటలైజేషన్ ఆఫ్ విలేజ్ మ్యాప్స్**

టిజిఆర్ఏసి (TGRAC - తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్) ద్వారా సర్వే రికార్డులను (మ్యాపులు) డిజిటలైజేషన్ చేపడుతన్నామని మంత్రిగారు తెలిపారు. ప్రయోగాత్మకంగా నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని లింగాల గ్రామం, జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలోని తక్కలపల్లి, ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని పెద్దకోరుకొండి మూడు గ్రామాలలో ఈ ప్రక్రియను రెండు రోజుల్లో ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈడిజిటల్ మ్యాప్ లను ఎక్కడినుండైనా సులభంగా యాక్సెస్ చేయవచ్చని, మాన్యువల్ పద్ధతుల కంటే వేగంగా మరియు తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన సమాచారం పొందవచ్చన్నారు. డిజిటల్ మ్యాపింగ్ ద్వారా భూక్షేత్రాల పరిమాణం, ఆకృతి వంటి వివరాలు ఖచ్చితంగా పొందవచ్చన్నారు .ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెరగడంతో పాటు మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. పునరుద్ధరణ మరియు భద్రత డిజిటల్ రూపంలో భద్రంగా నిల్వ చేయవచ్చు కాలానుగుణంగా అప్డేట్ చేయవచ్చు అని వివరించారు.



## శబ్ద కాలుష్యం చేస్తున్న బుల్లెట్ వాహనాల పై పోలీసులు కఠిన చర్యలు

బోధన్ పట్టణం, మే 19, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో శబ్ద కాలుష్యం సృష్టిస్తున్న బుల్లెట్ వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు కఠినంగా స్పందించారు. సైలెన్సర్ తొలగించి, అధిక శబ్దంతో రోడ్లపై తిరుగుతున్న వాహనాలను గుర్తించి, వాటిని పట్టుకుని, వాహనదారులపై జరిమానాలు విధించడం జరిగింది. ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, పట్టణ సీఐ వెంకటనారాయణ సంయుక్తంగా ప్రకటించిన వివరాల ప్రకారం, ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా శబ్ద కాలుష్యం చేస్తే, సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతియుత బోధన్ పట్టణ వాతావరణాన్ని కాపాడేందుకు ఇది కీలకమైన చర్యగా పేర్కొన్నారు. శబ్ద కాలుష్య నియంత్రణ కోసం బోధన్ ట్రాఫిక్ శాఖ ఇటువంటి తనిఖీలు రెగ్యులర్‌గా చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు.



## బోధన్ పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్ పెంచుతున్న పోలీసులు

: **అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు**

బోధన్ పట్టణం, మే 19, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో పోలీసు శాఖ నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తోంది. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావాలన్న దృష్టితో బోధన్ సీఐ వెంకట నారాయణ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఫుట్ పెట్రోలింగ్‌ను చేపట్టారు. పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో ఆకతాయిల ఆగడాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నట్లు గుర్తించి, అక్కడ ప్రత్యేకంగా నిఘా పెంచుతున్నామని సీఐ పేర్కొన్నారు. ఇలా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం వల్ల ప్రజల్లో భద్రతా భావన పెరిగే అవకాశం ఉందని, శాంతిభద్రతలను కాపాడడంలో ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభించామని తెలిపారు. ఈ ఫుట్ పెట్రోలింగ్‌లో మహిళ ఎస్సైతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని రహదారులు, కాలనీలు, యువత ఎక్కువగా సందరించే ప్రాంతాల్లో పోలీసు విభాగం నిఘా కొనసాగించనుంది. బోధన్ పోలీస్ శాఖ ఈ చర్యల ద్వారా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తోంది.



# కుంటను తలపిస్తున్న కంగ్టి-పిట్లం రోడ్డు...

* చినుకు పడితే చిత్తడే...
* మరమ్మతులకు నోచుకోని రోడ్డు
* శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడుస్తున్న ప్రారంభించిన రోడ్డు పనులు
* చెరువును తలపిస్తున్న ఎస్సీ కాలనీ రోడ్డు





కంగ్టి, 19 మే (సమయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలకేంద్రంలోని సుభాష్ చంద్ర బోష్ చౌరస్తా నుండి పిట్లం వైపు వెళ్లే రోడ్డు చిన్న చినుకుపడిన రోడ్డు మొత్తం బురదతో నిండిపోతుంది.రోడ్డు మొత్తం అధ్వానంగా తయారైపోయింది. రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి వర్షం వస్తే చాలు నీరు అంత గుంతలలో నిండిపోతుంది.ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన రోడ్డు పనులు మాత్రం ముందుకు సాగడం లేదు.రోడ్డు నిర్మాణం కోసం శంకున శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడుస్తున్నా రోడ్డు పనులు ఇంకా ఇంతవరకు ప్రారంభించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారులు మారినా పార్టీ మారినా ఎస్సీ కాలనీ రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు రోడ్డు పరిస్థితి తయారయిందని అన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే వానదారులు, ప్రజలు జంకుతున్నారు.ఏప్పుడు ఏ ఆపద ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఎక్కడ గుంతలు ఉన్నాయో ఎక్కడ రోడ్డు ఉందో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మండలం నుండి ప్రధాన రోడు కావడంతో నిత్యం 100లాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి ఈ రోడ్డు మార్గన వెళ్లడానికి నరకయాతనంగా ఉందంటూ వాహనదారులు వాపోతున్నారు. ఇదే రోడ్డు గుంత నిత్యం వందలాది మంది వాహనాలు,అధికారులు ప్రజాప్రతిని ఇదే మార్గంలో ప్రయాణిస్తున్న రోడ్డు నిర్మాణ పనులపై స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనీ అధికారుల తీరుపై వానదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.10 సంవత్సరలనుండి ఈ రోడ్డు పరిస్థితి ఇలాగే ఉందని రోడ్డుకు కనీస మరమ్మత్తులు చేయకుండా రోడ్డు ఇలాగే వదిలేశారని అన్నారు. గ్రామపంచాయతీ ఫండ్స్ నుండి గుంతలు కూడా పూర్చకుండా అలాగే వదిలేశారు. సీసీ రోడ్డు వేసే వరకు గుంతలు మొత్తం పూడ్చి నిల్వ ఉన్న నీరు మొత్తం తీసేసి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్ బి అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై నీరు నిలువ ఉండకుండా రోడ్డుకు మరమ్మత్తులు చేసి సమస్య పరిష్కరించాలని వాహనదారులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

* **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి మే19 (సమయం న్యూస్) : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో 44 దరఖాస్తులు రాగా రెవిన్యూ సమస్యలతో పాటు హౌసింగ్, డిపిఓ, ఎలక్ట్రిసిటి , డీఆర్ డిఓ శాఖల కు చెందిన అర్జీలు ఉన్నాయి. ప్రజావాణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి, డిఆర్ఓ పద్మజ రాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ,ఆర్ డి ఓ లు , పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు అర్హత కలిగిన పేదలకే కేటాయించాలి

: **బోధన్ సబ్ కలెక్టర్‌కు సిపిఐ(ఎం) వినతి**



బోధన్ మండలం, మే 19, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని అర్హత కలిగిన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ, సోమవారం రోజున బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కి సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించబడింది. ఈ సందర్భంగా పార్టీ బోధన్ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ జంబిశెట్టి శంకర్ గౌడ్ మాట్లాడారు. బోధన్ మండలంలోని బండారుపల్లి గ్రామంలో స్థలం కలిగి, ఇల్లు నిర్మించడానికి సిద్ధంగా ఉన్న పేద ప్రజలు ఉన్నప్పటికీ, వారిని లబ్ధిదారులుగా గుర్తించకపోవడం దురదృష్టకరం. ఇందిరమ్మ ఇళ్ల కమిటీల పేరుతో ఏర్పడిన కొంతమంది సభ్యులు పక్షపాత ధోరణితో తమ అనుచరులను లబ్ధిదారులుగా గుర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, ప్రజలు లబ్ధి కోసం ప్రశ్నించినప్పుడు, "మాకు ఓటు వేయలేదుగా" అని చెప్పడం ప్రజాస్వామ్యానికి భిన్నమని ఆయన అన్నారు. ప్రజలంతా ప్రభుత్వ పథకాలపై సమానంగా హక్కు కలిగి ఉంటారని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న నాయకులు ప్రజల సమస్యలను సామూహికంగా చూసుకుని, అన్నివర్గాలపైనా సమానంగా వ్యవహరించాలని, పక్షపాతం ప్రదర్శించడం మానుకోవాలని సూచించారు. అందువల్ల ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేసి, అఖిలపక్షాల ఆధ్వర్యంలో కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి వహీద్, శారద, కాడి సాయిలు, మాధవరావు, దాసి గోపి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వన మహోత్సవానికి కార్యచరణ సిద్ధం చేయండి

* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మే 19(సమయం న్యూస్) : మెదక్ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు అధికారులు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమ శాఖల వారీగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల వారీగా 37




లక్షల మొక్కలు నాటేందుకు ప్రభుత్వ లక్ష్యాలను సూచించడం జరిగిందని పటిష్ట కార్యచరణ తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు . వర్షాలు మొదలైన నాటి నుండే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, అటవీ శాఖ సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఏరియాల వారీగా నర్సరీలో మొక్కలు పెంచి నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని సంబంధిత శాఖలకు మొక్కలు అందజేయాలని డిఆర్డిఓ ను ఆదేశించారు. గత సంవత్సరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు చనిపోతే వాటి ప్లేస్ లో కొత్త మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులు సమన్వయంతో వనమహోత్సవ కార్యక్రమం జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ భుజంగరావు,డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురికి జైలు శిక్ష

* **రాత్రివేళ హోటళ్ల నిర్వహణపై కఠిన చర్యలు**

బోధన్ పట్టణం, మే 19, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో నిర్దిష్ట సమయానికి మించి హోటళ్లను, టీ షాపులను తెరిచి ఉంచిన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు సీఐ వెంకట నారాయణ తెలిపారు. సోమవారం రోజున, ఈ కేసులో నిందితులను బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేషతల్ప సాయి ముందు హాజరుపరిచారు. ఇందులో భాగంగా, ఇద్దరు దాబా యజమానులు మరియు ఇద్దరు టీ షాప్ యజమానులు రాత్రిపూట అక్రమంగా వ్యాపార నిర్వహణ చేసినందుకు గాను ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష, మరొకరికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడిపిన ఒక వ్యక్తికి కూడా రెండు రోజుల జైలు శిక్ష విధించబడింది. పట్టణంలోని శాంతి భద్రతలు కాపాడేందుకు, రాత్రివేళ నిర్దిష్ట సమయం తర్వాత హోటళ్లు, దాబాలు, ఇతర వాణిజ్య సంస్థలు మూసివేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు నిఘా పెంచారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రం ప్రారంభం

నిజామాబాద్ మే 19 (సమయం న్యూస్) : సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కార మార్గమే సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రం యెక్క ప్రాధాన ఉద్దేశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి అన్నారు. నేడు నగరంలోని దుబ్బ రోడ్డులోగల ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి భరత లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ మధ్యవర్తిత్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొంత మంది తటస్థ వ్యక్తులకు ఎంపిక చేసి వారికి శిక్షణ కల్పించి ఈ కేంద్ర నిర్వహణ భాదతను అప్పగించటం జరుగుతుందన్నారు ఒక్కో కేంద్రంలో 5 చొప్పున కమ్యునిటి మీడియేషన్ వాలంటీర్స్ ఉంటారని వివరించారు..... ప్రధానంగా ఈ మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా సామరస్య పూర్వకంగా సమస్యలను పరిష్కరించుకుంటారు తగాదా పడే వ్యక్తులు నిష్పక్షపాత,తటస్థ మధ్యవర్తి ద్వారా ఐచ్చికంగా సహకరించుకుని వివాదాలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి & సివియర్ సివిల్ జడ్జ్ జి.ఉదయ్ భాస్కర్ రావ్ మరియు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు సంస్థ ప్రతినిధులు ఇతర మధ్యవర్తిత్వ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకు పెద్ద వసతులు దిబ్బ

## జిన్నారం గిరిజన గురుకుల విద్యాలయం

మండల కేంద్రమైన జిన్నారం లో గల తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల పరిస్థితి 'పేరుకు పెద్ద వసతులు దిబ్బ'లాగా ఉంది. జిన్నారం గిరిజన గురుకులానికి పరీక్ష ఫలితాలలో క్రీడలలో మంచి పేరుంది ఇటువంటి విద్యాలయం లో వసతులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీంతో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిన్నారం గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు నిర్వహించే తరగతులలో 2018 వ సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ వరకు పెంచడం జరిగింది. ఎంపీసీ, బైపీసీలలో ఒక్కొక్క గ్రూపుకు 40 మంది చొప్పున మొదటి, రెండో సంవత్సరాలు కలిపి 160 మంది విద్యార్థులు, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 480 మంది విద్యార్థులు కలరు. మొత్తం కలిపి సుమారు 600 పై చిలుకు విద్యార్థులు ఉంటున్నారు. తరగతుల నిర్వహణ, ల్యాబ్లు, ప్రత్యేక కార్యాలయము, స్టాఫ్ రూమ్, ఇతర కార్యకలాపాల నిర్వహణకు గదులు సరిపోవడం



లేదు. కొన్ని సందర్భాల్లో తరగతి గదులను చెట్ల కింద నిర్వహించాల్సి వస్తుందని అధ్యాపకులు వాపోయారు. వసతి గృహాల్లో విద్యార్థులకు సరిపడా బెడ్లు,బాత్రూమ్ లు, ఇతర సామాగ్రి లేకపోవడంతో విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. విద్యాలయం అన్నింటి లో ముందున్న సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రంగానే వున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇట్టి విషయమై విద్యాలయం ప్రదానోపాధ్యాయుడు వెంకటనారాయణ తో మాట్లాడగా వసతి గృహం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం...

: **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ మే19 (సమయం న్యూస్) : ప్రజావాణిలో వచ్చిన ప్రజల దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా ఆమె స్వీకరించారు. రైతు రుణమాఫీ, వైద్యం, విద్య, వ్యవసాయం, భూ వివాదాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల మంజూరు, పింఛను, తదితర సమస్యల పరిష్కారానికి ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖలవారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పరిష్కార వివరాలను దరఖాస్తుదారులకు అందించడంతో పాటు, సంబంధిత ఫైళ్లలో స్పష్టమైన రిమార్కులు చేర్చాలని ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రారంభించిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని కలెక్టర్ తెలిపారు. ఫోన్ ద్వారా వచ్చిన అర్జీలను నమోదు చేసి, వాట్సాప్ ద్వారా రసీదు పంపే విధానాన్ని అమలు చేశారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెలాఖరులోగా అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని, మండల ప్రత్యేకాధికారులు మండల స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతుల పరిశీలన, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల చేరిక పెంచే చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల తాకిడితో కుంభమేళాను తలపిస్తున్న కాళేశ్వరం

కాళేశ్వరం మే19 (సమయం న్యూస్) : సోమవారం ఉదయం నుండే పుష్కర స్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంటుంన్నారు. ఉదయం నుండే వేలాదిగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి తరలివస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భక్తులు తెల్లవారుజామునే చేరుకుంటున్నారు. కాళేశ్వరంలోని ప్రతి మూల కోణం భక్తులతో నిండిపోతోంది. ప్రధాన ఘాట్‌లు, స్నానాల ప్రాంతాలు, దేవాలయం పరిసరాలు జనసంద్రమయంగా మారాయి. ఇది కుంభ మేళాను తలపించేలా ఉంది. భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పుష్కర స్నానాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఉదయం నుండి సరస్వతి ఘాట్ లో పారిశుద్ధ్య, స్నానాలు ఘాట్లు పరిశీలంచారు. ఏర్పాట్లు పై అధికారులకు అక్కడికక్కడే వాకి టాకి ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు.

# సమాచార కమీషనర్ పదవులకు బీసీలు అనర్హులా?

* **ఆరుగురు పదవుల్లో ఒక్కటి బీసీలకు ఇవ్వరా... ఇదెక్కడి సామాజిక న్యాయం**
* **ప్రతి నామినేటెడ్ పోస్టుల్లో 42 శాతం బీసీలకు ఇవ్వాల్సిందే**
* **ఇప్పటికైనా సమాచార కమిషనర్ నియమకలో ముగ్గురు బీసీలకు అవకాశం కల్పించాలి**
* **బీసీలను అవమానిస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతాం**
* **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**



హైదరాబాద్ మే19( సమయం న్యూస్) : ఇటీవల నియమించిన రాష్ట్ర సమాచార కమిషనర్ నియామకాల్లో సామాజిక న్యాయం పూర్తిగా కొరబడిందని, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బీసీలకు ఒక్కటి కూడా అవకాశం ఇవ్వకుండా,అగ్రకులాలకే సమాచార కమిషనర్ పదవులు కట్టబెట్టడాన్నీ తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తెలంగాణలో జరిగిన కులగనన లెక్కల ప్రకారం ప్రతి నామినేటెడ్ పోస్టులో 56% బీసీలకు వాటా కల్పించాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. నేడు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ మేధావుల వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ ఏం బాగయ్య, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమలతో కలిసి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగనణ చేసి ఎవరి వాటా వారికి ఇస్తామని ఒకవైపు హామీలు గుప్పిస్తూ...ఇంకొక వైపు వాటిని అమలు చేయకపోవడం తగదన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ పదవుల భర్తీలో బీసీలను పక్కకు పెట్టడం ఇది రెండు కోట్ల మంది బీసీలను అవమానించడం అవుతుందని ఆయన అన్నారు సమాచార కమిషనర్ లు కావలసిన అన్ని అర్హతలు బీసీలకు ఉన్నప్పటికీ నియమకాల్లో మాత్రం బీసీ కులమే అనర్వహతగా మారిందా అంటూ ఆయన ప్రశ్నించారు. క్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుకుని బీసీలకు ఖాళీగా ఉన్న మిగతా మూడు సమాచార కమిషనర్ పదవులను బీసీలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు కులగనణ చేసి న్యాయం చేస్తామని పదేపదే చెబుతున్న దరిమిల బీసీలు ప్రభుత్వానికి అండగా ఉన్నారని, కానీ ప్రభుత్వం మాత్రం చీఫ్ సెక్రటరీ నుండి మొదలుకొని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, సమాచార కమిషనర్లు నామినేటెడ్ పోస్టులు తదితర అన్నింటిని అగ్రకుల సామాజిక వర్గాలకు కట్టబెట్టడాన్ని బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, దీనిని అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వంపై బీసీలు విశ్వాసం పొందాలంటే జనాభా దామాషా ప్రకారం కానీ, లేదా కనీసం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు చేసిన విధంగా 42 శాతం పదవులు ఇవ్వాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా బీసీలు పెద్ద ఎత్తున ఉంధ్యమించక తప్పదని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ మేధావుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ ఎం బాగయ్య, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, గౌడ జన హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభూ, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కడారి వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


# బోధన్ పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్ పెంచుతున్న పోలీసులు

* **అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు**

బోధన్ పట్టణం, మే 19, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో పోలీసు శాఖ నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తోంది. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావాలన్న దృష్టితో బోధన్ సీఐ వెంకట నారాయణ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఫుట్ పెట్రోలింగ్‌ను చేపట్టారు. పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో ఆకతాయిల ఆగడాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నట్లు గుర్తించి, అక్కడ ప్రత్యేకంగా నిఘా పెంచుతున్నామని సీఐ పేర్కొన్నారు. ఇలా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం వల్ల ప్రజల్లో భద్రతా భావన పెరిగే అవకాశం ఉందని, శాంతిభద్రతలను కాపాడడంలో ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలి



పారు. ముఖ్యంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభించామని తెలిపారు. ఈ ఫుట్ పెట్రోలింగ్‌లో మహిళ ఎస్సైతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని రహదారులు, కాలనీలు, యువత ఎక్కువగా సందరించే ప్రాంతాల్లో పోలీసు విభాగం నిఘా కొనసాగించనుంది. బోధన్ పోలీస్ శాఖ ఈ చర్యల ద్వారా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తోంది.



# అక్రమార్కులపై చర్యలు తీసుకోండి..

* **జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గడ్డపోతారం గ్రామస్తులు**

జిన్నారం, మే 19,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీలోనీ అల్లి నగర్ ప్రభుత్వభూమి సర్వే నంబర్ 27 తెలంగాణ కాలినిలో, సర్వే నెంబరు 10లో కొందరు వ్యాపారులు వెంచర్ల రూపంలో ప్రభుత్వ అసైన్ భూముల్లో ప్లాట్లను విక్రయిస్తున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని గడ్డ పోతారం గ్రామస్తులు సంగారెడ్డి జిల్లా పరిపాలనా అధికారికి సోమవారం పిర్యాదు చేశారు. అక్రమదారులకు రెవెన్యూ అధికారులు కూడా మద్దతు తెలుపుతున్నారని, కావున గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను ఆపి, గ్రామ అవసరాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజావాణి లో పిర్యాదు చేశారు .ఈ కార్యక్రమంలో నారాబోయిన శ్రీనివాస్, ఎంపీ బాలయ్య, సత్యనారాయణ , నారాబోయిన నాగరాజులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండ

* **టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి**

దౌల్తాబాద్, మే 19: రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ 132/33 కెవి ట్రాన్స్ కో సబ్ స్టేషన్ లో 31.5 ఎంబీఏ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ లో 1016 కెవి ట్రాన్స్ఫార్మర్ తో లో వోల్టేజ్ తో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మల్లేశం పల్లి మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దశరథ్ రెడ్డి లు నా దృష్టికి తీసుకురాగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు తెలుపగా వెంటనే 31.5 ఎంబీఏ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని ఎల్లప్పుడూ



రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే ఉచిత విద్యుత్తు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది బాలకృష్ణ, దుద్దెడ స్వామి, బుచ్చిరెడ్డి, షాదుల్లా, చారి, రాము, రవీందర్ రెడ్డి, వెంకట్, ఎల్లం, ఆనందం తదితరులు పాల్గొన్నారు...



## అంబర్ పేట డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్

అంబర్ పేట, మే ,19(సమయం న్యూస్) : పారిశుధ్య కార్మికులు, స్థానిక శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశుభ్రత పట్ల దృష్టి సారించాలని అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తెలియజేశారు. అంబర్ పేట డివిజన్ చెన్నారెడ్డి నగర్ లో స్థానిక జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి పర్యటించి స్థానికంగా అపరిశుభ్రంగా వున్న చెత్త కుప్పలను తొలగింపచేశారు, ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్ల పైన చెత్త వేయకుండా స్థానిక జిహెచ్ఎంసి సిబ్బంది దృష్టి సారించాలని అందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పలు పార్టీల నాయకులు బస్తి ప్రజలు దయాకర్ యాదవ్, బాబురావు,భగవాన్,చున్ను, అరుణ్, రవి, బాలరాజు,ఎస్ఎఫ్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందాపూర్ గ్రామంలో
# ఘనంగా శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం





బోధన్ మండలం, మే 19, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలానికి చెందిన అందాపూర్ గ్రామంలో శ్రీ బీరప్ప కామ రతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించబడింది. ఈ బీరప్ప కామరతి కళ్యాణం కురుమ సమాజం యొక్క ఐక్యతను ప్రతిబింబిస్తూ, వారసత్వ సంప్రదాయాలను కాపాడే దిశగా అడుగులు వేస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాడి పశువులు, గొర్రెలు సంపదగా ఉండాలని కోరుకుంటూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ మహోత్సవంలో కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేత్రి రాజు, బోధన్ మాజీ సర్పంచ్ రావు బాగంగాధర్, బోధన్ పట్టణ అధ్యక్షుడు ఈరయ్య, సహకార సంఘం అధ్యక్షుడు దేవరావు, మండల కురుమ సంఘం అధ్యక్షుడు మేడి రవి పాల్గొన్నారు. అంబం సాయిలు, సాటపూర్ సాయిలు, జయరాం, బాబురావు, లక్ష్మణ్, భూమన్న, చందు, పోశెట్టి, భాస్కర్ లాంటి అనేక కురుమ బంధువులు హర్షాతిరేకంగా పాల్గొన్నారు. ఇక గ్రామ సహకార సంఘం అధ్యక్షుడు గంగిడ్ల ఈశ్వర్, గ్రామ సంఘం అధ్యక్షుడు కురుమ రాజు, హనుమాన్లు, సురేందర్, బలగం రాము, కురుమ లస్మయ్య, సాయిలు తదితరులు ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేశారు.



## సరస్వతి పుష్కరాలకు హాజరైన బండి సంజయ్, హైకోర్టు జడ్జ్ నర్సింగ రావు

కాళేశ్వరం మే19( సమయం న్యూస్) : కాలేశ్వరం త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కర స్నానం ఆచరించిన కేంద్ర మాత్య బండి సంజయ్, హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింగా రావు. కాళేశ్వరం పుష్కర స్నానానికి, దర్శనానికి సతీసమేతంగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింగరావు గ సోమవారం పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాకు చెందిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి అఖిల, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ న్యాయమూర్తి దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ న్యాయమూర్తి దంపతులకు సరస్వతి మాత చిత్రపటాన్ని అందజేశారు.

## మైనారిటీ స్కూల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలిచినందుకు
# క్రీసెంట్ హైస్కూల్ నీ వరించిన ఏఎంఈఐ అవార్డు




బోధన్ పట్టణం, మే 19, సమయం న్యూస్ : ఇటీవల హైదరాబాద్ లో కే.ఎల్.ఎన్.ప్రసాద్ ఆడిటోరియంలో అసోసియేషన్ ఆఫ్ మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ (ఏ.ఎం. ఈ.ఐ) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలతో ప్రతిభ కనబరిచిన మైనారిటీ విద్యాసంస్థలకు, విద్యార్థులకు అభినందన సభలో ఏర్పాటు చేసి అవార్డులను, ప్రశంసాపత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి నాంపల్లి ఎమ్మెల్యే మొహమ్మద్ మాజీద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై, విజేతల్ని ప్రోత్సహించారు. బోధన్ పట్టణంలోని క్రీసెంట్ హైస్కూల్ కి చెందిన విద్యార్థి షేక్ అవేస్ అక్బర్ కూడా ఈ అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందుకున్నవారిలో ఉన్నాడు. స్కూల్ కరస్పాండెంట్ జావేద్ అలీ తో పాటు షేక్ అవేస్‌కు ప్రత్యేకంగా సన్మానం జరిపారు. ఈ సందర్భంగా జావేద్ అలీ మాట్లాడుతూ, “విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల మద్దతు వలన క్రీసెంట్ హైస్కూల్ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందింది. ఇది మా అందరికీ గర్వకారణం,” అని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని విజయాలను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీసెంట్ హైస్కూల్ ఈ అవార్డుతో మరో మైలురాయిని చేరుకుంది. విద్యారంగంలో బోధన్ పట్టణానికి గర్వకారణంగా నిలిచిన ఈ ఘనతపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## పుత్రోత్సాహంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

* **గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న ఎమ్మెల్సీ కవిత కుమారుడు ఆదిత్యా**


హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుత్రోత్సవం వ్యక్తపర్చారు. ఎమ్మెల్సీ కవిత పెద్ద కుమారుడు ఆదిత్యా అమెరికాలోని ఓక్ ఫారెస్ట్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యురేషన్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీ లో జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత, అనీల్ కుమార్ దంపతులు హాజరయ్యారు. గ్రాడ్యురేషన్ కు సంబంధించిన ఫోటోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసి ఎమ్మెల్సీ కవిత తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. “ఆదిత్యా, నీ చిట్టి చేతిని పట్టుకోవడం నుండి నువ్వు డిగ్రీ పట్టుకోవడం వరకు చూశాను. ఎంత గొప్ప ప్రయాణం అది. నువ్వు చాలా కష్టపడ్డావు. ఎంతో ఎదిగావు. మేమందరం గర్వపడేలా చేశావు” అని ఎక్స్ లో పేర్కొన్నారు. ఒక తల్లిగా ఎంతో గర్వపడుతున్నానని



సంతోషం వ్యక్తం చేశారు. కాగా, ఈ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఏడు రోజుల పాటు అమెరికా పర్యటనకు ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఈ నెల 23వ తేదీన ఎమ్మెల్సీ కవిత తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# పాక్ టార్గెట్‌లో గోల్డెన్ టెంపుల్.. గీత కూడా పడనివ్వని భారత ఆర్మీ

ఆపరేషన్ సిందూర్‌ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్ సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వాటిని సమర్ధ వంతంగా తిప్పికొట్టామని తెలి పారు. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు పౌరు లకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. “పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ద మయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా



అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారు” అని మేజర్ జనరల్ వెల్ల డించారు. ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో భారత సైన్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్‌ను భారత్‌పై ప్రయోగించింది. మన ఎస్400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి. వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్ట్రన్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.

# గుల్జార్‌హౌస్ వద్ద ఘటనపై నివేదిక ఇవ్వండి.. మానవహక్కుల సంఘం ఆదేశం


హైదరాబాద్: గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై రాష్ట్ర మానవహక్కుల సంఘం స్పందించింది. ఘటనను సుమోటోగా స్వీకరించిన కమిషన్ ఛైర్మన్.. కేసును విచారించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. భవన భద్రత, విద్యుత్ నిర్వహణపై మీడియాలో కథనాలు రావడంతో




కమిషన్ స్పందించింది. 17 మంది మృతిపై జూన్ 30లోగా నివేదిక సమర్పించాలని సీఎస్‌తోపాటు హైదరాబాద్ సీపీ, అగ్నిమాపక డీజీ, టీఎస్ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది. చార్మినార్ పరిధి గుల్జార్‌హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులున్నారు. ఆదివారం ఉదయం భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది రక్షించి ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు.

## సిద్దిపేటలో ఓ కుటుంబానికి చెందిన ఐదుగురు అదృశ్యం

సిద్దిపేట పట్టణం: పట్టణంలోని ఖాదర్‌పుర వీధిలో నివసించే ఓ కుటుంబంలోని ఐదుగురు అదృశ్యమ య్యారు. శనివారం ఉదయం నుంచి వారు కనిపించట్లేదు. ఫోన్లను ఇంట్లోనే వదిలేసి వెళ్లారు. స్థానికులు, బంధువులు ఏదైనా ఊరికి వెళ్లారని అనుకొని ఊరుకున్నారు. కానీ, రెండ్రోజులైనా వారి జాడ తెలియక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరబత్తిని బాలకిషన్‌కు అప్పులు ఉన్నా యని, తనకు డబ్బులు ఇచ్చేవారు ఇవ్వకపోవడంతో వడ్డీలు కట్టలేక ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నట్లు లేఖ రాసి పెట్టారని బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలకిషన్ తండ్రి జనార్దన్, భార్య వరలక్ష్మి, కుమారుడు శ్రావణ్, కుమార్తెలు కావ్య, శిరీష



కనిపించట్లేదని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన వారి ఆచూకీ కని పెట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని ఏసీపీ మధు తెలిపారు.

## ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు నిధులు విడుదల: పొంగులేటి

హైదరాబాద్: ఇప్పటి వరకు 5,364 ఇందిరమ్మ ఇళ్లకు రూ.53.64 కోట్లు చెల్లించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 21,104



ఇళ్ల గ్రౌండింగ్ జరిగిందన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని వెల్లడించారు. బేస్‌మెంట్ పూర్తయిన 1,383 .. గోడలు కట్టిన 224 ఇళ్లకు రూ. 16.07 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు.

## వరంగల్ రైల్వే స్టేషన్ కొత్త లుక్.. రైల్వే మంత్రి ఆసక్తికర ట్వీట్

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే. రైల్వే స్టేషన్లకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు స్టేషన్ బిల్డింగ్ రూపురేఖలు, వెయిటింగ్ రూమ్స్, టాయిలెట్స్, లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఉచిత వైఫై సౌకర్యంతో పాటు చుట్టుపక్కల నగర ప్రాంతాలతో స్టేషన్లను అనుసంధానించే పనులు చేపడుతున్నారు. అమృత్ భారత్ పథకం కింద తెలంగాణలోని వరంగల్ రైల్వే స్టేషన్‌లో రూ.25.41 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. తెలంగాణ అమృత్ స్టేషన్ వరంగల్ ఫిబ్రవరి 2024 శంకుస్థాపన జరిగిందని, మే 2025న అభివృద్ధి పనులు దాదాపు పూర్తి కావోస్తోందని వరంగల్ రైల్వే స్టేషన్ ప్రస్తుత న్యూ లుక్ ఫోటోలను కేంద్ర మంత్రి షేర్ చేశారు. మరోవైపు రైల్వే మంత్రి ట్వీట్‌ను బీజేపీ తెలంగాణ స్టేట్ చీఫ్, కేంద్ర




మంత్రి కిషన్ రెడ్డి రీ ట్వీట్ చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద, తెలంగాణలోని వరంగల్ రైల్వే స్టేషన్‌లో రూ.25.41 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో తలపెట్టిన ఈ పునరుద్ధరణ పనులు ముగింపు దశలో ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల కల్పన, సౌకర్యాలను మెరుగుపరచడంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఎక్స్ వేదికగా షేర్ చేశారు. కాగా, తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 117 (ఆంధ్రప్రదేశ్ లో 73, తెలంగాణలో 40) రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ పథకం తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు



హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది.

**చురుగ్గా నైరుతి రుతుపవనాలు**

బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్.. హాల్‌టికెట్లు విడుదల

రాష్ట్రంలో ఈ ఏడాది నిర్వహించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల ఫలితాలు గత నెల(ఏప్రిల్)లో తెలంగాణ ఇంటర్ బోర్డు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఫలితాల్లో ఫెయిలైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు, తక్కువ మార్కులు వచ్చాయని భావిస్తున్న విద్యార్థులకు ఇంప్రూవ్‌మెంట్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పరీక్షల షెడ్యూల్ కూడా విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ మొత్తం 4,12,724 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందులో ఇంప్రూవ్‌మెంట్ రాసేవారు 50 వేల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఈ తరుణంలో.. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు తాజాగా అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ హాల్‌టికెట్లు విడుదల చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్




సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల(మే) 22 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇక, ఈ ఏడాది జరగనున్న సప్లిమెంటరీ ఎగ్జామ్స్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్టియర్, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఈ క్రమంలో విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://tgbie.cgg.gov.in/ ద్వారా తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పాత హాల్‌టికెట్ నెంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేసి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## కొండారెడ్డిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు



సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో కుటుంబ సమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు ముఖ్యమంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. సీఎం రాక సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, లోక్‌సభ సభ్యులు మల్లు రవి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీగా డీఎస్పీలు బదిలీ

తెలంగాణ పోలీస్‌శాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో భారీగా డీఎస్పీలను బదిలీ చేసింది. మొత్తం 77 మందిని బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల డీఎస్పీగా వెంకటస్వామి, బాలానగర్ ఏసీపీగా నరేశ్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా శ్రీకాంత్ గౌడ్, మాదాపూర్ ఏసీపీగా సీహెచ్ శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపీగా శ్రీకాంత్, మేడ్చల్ ఏసీపీగా శంకర్ రెడ్డి, సంతోష్ నగర్ ఏసీపీగా సుఖ్‌దేవ్‌సింగ్, హుజూరాబాద్ డీఎస్పీగా మాధవి, కామారెడ్డి డీఎస్పీగా శ్రీనివాసరావు, పటాన్‌చెరు ఏసీపీగా ప్రభాకర్, సిద్దిపేట ఏసీపీగా రవీందర్ రెడ్డి, కూకట్‌పల్లి ఏసీపీగా రవికిరణ్ రెడ్డి, పేట్‌బషీర్‌బాద్ ఏసీపీగా బాలగంగిరెడ్డి,




మహేశ్వరం ఏసీపీగా జానకిరెడ్డి, షాద్‌నగర్ ఏసీపీగా లక్ష్మినారాయణ సహా మొత్తం 77 మందిని డీజీపీ బదిలీ చేశారు.





# కాఫీ.. సౌందర్య పోషణలోనూ..!

**'కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో..!' కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్‌ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. కాఫీ పొడి/గింజల వల్ల ఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు.**

**స్క్రబ్‌గా..**

కాఫీపొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం స్నానం చేసే సమయంలో కాఫీపొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రబింగ్ కోసం కాఫీ గింజలను సైతం వాడచ్చు.

**ముడతలు పడకుండా..**

చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఈ క్రమంలో కాఫీ మంచి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌లా పని చేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కల టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగా కలిపి, బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.



**కళ్ల విషయంలో..**

నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉంటాయి. వాటి కోసం సహజమైన ఉత్పత్తులతో పాటు మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం. ఈ క్రమంలో ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చంటున్నారు నిపుణులు. కాఫీలో ఉన్న ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితికి తీసుకొస్తాయి. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉపయోగించే క్రీంలో మెత్తగా ఉండే కాఫీపొడి కొద్ది మొత్తంలో కలిపి రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా..**

జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తుంటాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్‌గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. దీనికోసం కాఫీపొడిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత దీనిని ఒక గిన్నెలోకి వడపోయాలి. ఈ నీటిని జుట్టుకు అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. కాఫీపొడి జుట్టుకు కలరింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది.

# బేకింగ్ వంటకాలు.. చక్కగా రావాలంటే!

**కేక్స్, కుకీస్, బ్రెడ్, పఫ్స్.. ఇలాంటి బేకింగ్ ఐటమ్స్‌ని ఇంట్లో తయారు చేసుకున్నప్పుడు.. చాలామందికి బయటి మాదిరిగా పర్‌ఫెక్ట్‌గా రావు. ఇందుకు వీటిని తయారుచేసే క్రమంలో మనకు తెలియకుండా చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లే కారణమంటున్నారు నిపుణులు. కాబట్టి ఇలాంటి వంటకాల్ని తయారుచేసేటప్పుడు కొన్ని చిట్కాల్ని దృష్టిలో ఉంచుకుంటే.. పదార్థం పర్‌ఫెక్ట్‌గా రావడమే కాదు.. దాని రుచీ మరింత పెరుగుతుందంటున్నారు. ఇంతకీ ఏంటా టిప్స్? తెలుసుకుందాం రండి..**



* ఒక వంటకం పర్‌ఫెక్ట్‌గా కుదరాలంటే.. అందులో వాడే పదార్థాల కొలతలు చాలా ముఖ్యం. బేకింగ్ ఐటమ్స్‌కూ ఇది వర్తిస్తుంది. ఈ క్రమంలో ఆయా పదార్థాల్ని కొలిచే కప్స్, స్పూన్లు వాడడం మంచిది. వీటికి బదులుగా డిజిటల్ వెయింగ్ స్కేల్‌ను ఉపయోగిస్తే మరీ మంచిది.
* అలాగే తడి, పొడి పదార్థాల్ని కొలవడానికి వేర్వేరు కప్స్/స్పూన్స్ ఉపయోగించాలి. అప్పుడే పదార్థం కోసం కచ్చితమైన కొలతల్ని తీసుకోగలుగుతాం.
* వంటకం గురించి తెలుసుకోవడానికి పుస్తకంలో చదివినా, యూట్యూబ్‌లో చూసి చేసినా.. దానికి సంబంధించిన తయారీ విధానం అందులో చెప్పినట్లుగానే కచ్చితంగా పాటించాలి. అలాకాకుండా మధ్యమధ్యలో మన సొంత ప్రయోగాలు చేస్తే వంటకం పర్‌ఫెక్ట్‌గా కుదరదు.



* కొంతమంది పొడి పదార్థాల్ని జల్లెడ పట్టకుండానే వాడేస్తుంటారు. కానీ దానివల్ల కూడా వంటకం కుదరకపోయే అవకాశాలున్నాయంటున్నారు నిపుణులు. అందుకే జల్లెడ పట్టే స్టెప్‌ను విస్మరించకూడదంటున్నారు.
* బేకింగ్ వంటకాల్లో తేనె, నెయ్యి, మేపుల్ సిరప్.. వంటి చిక్కటి పదార్థాల్ని వాడతాం. అయితే వాటిని కొలిచి తీసుకునే క్రమంలో.. అవి ఆయా కప్పులు/స్పూన్ల అంచులకు అంటుకుపోతాయి. తద్వారా కొలత సరిగ్గా రాదు. ఈ సమస్య లేకుండా ఉండాలంటే.. ముందు కొలతల స్పూన్లు/కప్పుల లోపలి భాగంలో నాన్‌స్టిక్ కుకింగ్ స్ప్రేను స్ప్రే చేస్తే సరిపోతుంది.
* బేకింగ్ చేసే వంటకం మృదువుగా రావాలన్న ఉద్దేశంతో.. పిండి మిశ్రమాన్ని పదే పదే ఎక్కువసేపు కలుపుతుంటారు. అయితే దీనివల్ల కుకీస్ వంటి వంటకాలు గట్టిగా వస్తాయి. కాబట్టి పిండి కలిపేటప్పుడు ఇది గుర్తుపెట్టుకోవాలి.
* తడి, పొడి పదార్థాల్ని కలిపేటప్పుడు పిండి మిశ్రమంలో ముద్దలు ఏర్పడడం సహజం. అవి ఏర్పడకుండా ఉండాలంటే.. పొడి పిండిలో తడి పదార్థాల్ని కొద్దికొద్దిగా వేస్తూ కలుపుతుండాలి. తద్వారా కేక్స్, కప్ కేక్స్.. వంటివి మృదువుగా వస్తాయి.
* వంటకాన్ని బట్టి అవెన్‌ను పది నిమిషాల ముందే ప్రిహీట్ చేసుకోవడం ముఖ్యం. అలాగే ఉష్ణోగ్రత, రెసిపీ సమయాన్ని కరక్ట్‌గా సెట్ చేసుకున్నాకే పదార్థాన్ని అవెన్‌లో ఉంచాలి. ఇక ప్రతి రెసిపీని తయారుచేశాక, తిరిగి ఉపయోగించుకునే ముందు అవెన్‌ను శుభ్రం చేయడం వల్ల దాన్నుంచి దుర్వాసనలు రాకుండా.. అవి మనం తయారుచేస్తోన్న వంటకంపై ప్రతికూల ప్రభావం చూపకుండా జాగ్రత్తపడచ్చు.
* కొన్నిసార్లు బేకింగ్ వంటకంలో వాడే అన్ని పదార్థాలూ అందుబాటులో ఉండకపోవచ్చు. దాంతో వాటిని వదిలేసి వంటకం తయారుచేస్తుంటాం. దీనివల్ల కూడా వంటకం కచ్చితంగా కుదరదు. అందుకే ఆయా వంటకాలకు సంబంధించిన ముడి పదార్థాలన్నీ సమకూర్చుకున్నాకే తయారీ ప్రారంభించడం మంచిది.
* ఇక బేకింగ్ పదార్థాల తయారీ పూర్తయ్యాక.. దాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు రుచి చూపించి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి. తద్వారా బేకింగ్‌లో భాగంగా ఈసారి చేసిన పొరపాట్లు మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్తపడచ్చు.





# ఆసియా కప్‌నకు దూరమంటూ వార్తలు.. ఖండించిన బీసీసీఐ

ఇటీవల భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఏడాది జరగనున్న ఆసియా కప్ టోర్నీ నుంచి టీమ్‌ఇండియా వైదొలగాలని నిర్ణయించినట్లు వార్తలొచ్చాయి. అయితే, వీటిని బీసీసీఐ ఖండించింది. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన టీమ్‌ఇండియా ఆడే అవకాశాలు లేవని ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. అంతేకాకుండా జూన్ నెలలో జరిగే మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలొచ్చాయి. ప్రస్తుతం ఆసియా క్రికెట్ మండలికి పాకిస్థాన్ మంత్రి, పీసీబీ ఛైర్మన్ మోసిన్



నఖ్వీ అధ్యక్షుడిగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తల్లో నిజం లేదని బీసీసీఐ తాజాగా స్పష్టం చేసింది. 'ఈ రోజు ఉదయం నుంచి ఆసియా కప్, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ టోర్నీల్లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకున్నట్టు జరుగుతున్న ప్రచారం మా దృష్టికి వచ్చింది. అటువంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఇప్పటి వరకు బీసీసీఐ ఏసీసీ ఈవెంట్‌ల గురించి చర్చించలేదు. ప్రస్తుతం మా దృష్టి అంతా ఐపీఎల్‌ను సజావుగా నిర్వహించడం, టీమ్‌ఇండియా పురుషుల, మహిళల జట్ల ఇంగ్లాండ్ పర్యటనపైనే ఉంది. ఆసియా కప్ విషయం లేదా మరేదైనా ఏసీసీ ఈవెంట్ గురించి ఏ స్థాయిలోనూ చర్చ జరగలేదు. దీని గురించి ఏవైనా వార్తలు వస్తే అవన్నీ పూర్తిగా ఊహాజనితం. ఏసీసీ ఈవెంట్ గురించి ఏదైనా చర్చగాని, ముఖ్యమైన నిర్ణయంగాని తీసుకుంటే మీడియాకు వెల్లడిస్తాం' అని బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.

## టెస్టు కెప్టెన్సీ బాధ్యతలు గిల్‌కు అప్పగిస్తే.. గుజరాత్ కోచ్ స్పందనిదే!

టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్సీ విషయంపై చర్చ కొనసాగుతోంది. రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో.. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను ఎవరు ముందుండి నడిపిస్తారనేది ఆసక్తికరంగా మారింది. టెస్టు కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. అయితే.. బుమ్రా తరచూ గాయాలబారిన పడుతుండటంతో.. గిల్ ఈ రేసులో కాస్త ముందున్నాడు. మరోవైపు ఈ ఐపీఎల్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌ను అతడు అద్భుతంగా నడిపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గిల్‌కు టెస్టు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తే ఎలా రాణిస్తాడనే ప్రశ్నకు గుజరాత్ అసిస్టెంట్ కోచ్ ఆశిష్ కపూర్ స్పందించాడు. ''గిల్‌ను నేను అండర్ 16 రోజుల నుంచి చూస్తున్నాను. అతడు అందరికంటే ఎక్కువ ఆలోచిస్తాడు. తన గురించే కాకుండా.. పది మంది ఆటగాళ్ల గురించి కూడా ఆలోచిస్తాడు. మ్యాచ్‌లు ఎలా గెలవాలో ప్రణాళికలు వేస్తాడు'' అని తెలిపాడు. పరిమిత అనుభవం ఆధారంగా కెప్టెన్సీ సామర్థ్యాలను అంచనా వేయడం కష్టమని కపూర్ పేర్కొన్నాడు. ''2007లో ధోనీకి ప్రపంచకప్ బాధ్యతలు అప్పగించినప్పుడు.. అతడికి గతంలో కెప్టెన్సీ చేసిన అనుభవం కూడా లేదు. కానీ.. అతడు ప్రపంచంలోనే అత్యుత్తమ సారథిగా ఎదుగుతాడని అప్పట్లో ఎవరూ ఊహించి ఉండరు.

# సినిమా

## హెబ్బా బంజారా లుక్

టాలీవుడ్ నటి హెబ్బా పటేల్ బంజారా లుక్ లో ఫ్యాన్స్ ను పిదా చేస్తోంది. 'కుమారి21ఎఫ్ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిందీ అమ్మడు. తన ఫస్ట్ మూవీతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. ఈ సినిమా భారీ హిట్ అవ్వడంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా వచ్చిన అవకాశాలన్నింటిలో నటించి మెప్పించింది. కానీ స్టార్ హీరోయిన్ రేంజ్‌కి మాత్రం రాలేదు. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియా లో యాక్టీవ్‌గా ఉండే ఈ బ్యూటీ లేటెస్ట్ ఫొటోస్, వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా హెబ్బా పటేల్ తన ఇన్‌స్టాగ్రామ్ లో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది. అందులో బంజారా స్టైల్‌లో డ్రెసెప్ అయింది. ఇక ఈ పిక్స్‌కు 'జీ అప్సర అవార్డ్స 2025 కోసం తిరిగి వేదికపైకి అంటూ ట్యాగ్ లైన్ ఇచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.




## అదే నా కోరిక




శివ మనసులో శృతి మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ రెజీనా కసాండ్రా. ఆ తర్వాత రొటీన్ లవ్ స్టోరీ, కొత్త జంట, పిల్లా నువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు పొందింది. ఆతర్వాత తెలుగు చిత్ర పరిశ్రమలో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ .. బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. సొంత భాష తమిళం అమ్మడిని బాగా ఆదుకుంది. వచ్చిన అవకాశాల్ని వినియోగించుకుని ఖాళీ లేకుండా పనిచేస్తోంది. వెబ్ సిరీస్, ఐటెం సాంగ్స్ సైతం చేస్తూ అలరిస్తుంది. ఇటీవల రిలీజ్ అయిన 'జాట్', 'కేసరి చాప్టర్ 2' చిత్రాలతో మంచి విజయాలు అందుకుంది. తాజాగా రెజీనా సౌత్.. నార్త్ భామలను ఉద్దేశించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను ప్రేక్షకులతో పంచుకుంది. 'నేను పంజాబీ అమ్మాయి క్యారెక్టర్‌చేయలేను. ఒకవేళ ఒప్పుకున్నా అది పరిపూర్ణం కాదు. కానీ ఒక పంజాబీ అమ్మాయి సౌత్ లో ఎలాంటి పాత్ర వచ్చినా పోషించగలదు. అలాంటి వారిని చాలా క్లోజ్ గా చూసాను. సొంత భాషలో సినిమాలు చేయడం ఏ నటికైనా కంఫర్ట్ గానే ఉంటుంది. ఎలాంటి పాత్ర పోషించినా అది ప్రభావవంతంగా ఉండాలి. రెజీనా మంచి క్యారెక్టర్ చేసిందని అందరూ మాట్లాడుకోవాలి. అంత ప్రభావాన్ని చూపగలిగే స్థాయికి చేరుకోవాలన్నదే నా కోరిక. సౌత్ భామలు నార్త్ లో ఎక్కువ సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. అందుకు భాష అడ్డంకిగా మారకూడదు' అంటూ చెప్పుకొచ్చింది.

## పవన్‌కల్యాణ్ 'హరి హర వీరమల్లు' లేటెస్ట్ ఫొటోలు

**పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన హిస్టారికల్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. నిధి అగర్వాల్, బాబీ దేఓల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.**









## ఆ నటితో విశాల్ వివాహం ఫిక్స్..

హీరో విశాల్.. సాయి ధన్సికను వివాహం చేసుకోబోతున్నారంటూ కోలీవుడ్‌లో సోమవారం ఉదయం ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. దీంతో వీరిద్దరి పెళ్లి అంశం సోషల్ మీడియాలోనూ హాట్‌టాపిక్ అయింది. తాజాగా ఈ అంశంపై వారిద్దరూ స్పందించారు. చెన్నైలో నిర్వహించిన ఓ సినిమా ఈవెంట్‌లో విశాల్, సాయి ధన్సిక తామిద్దరం పెళ్లి చేసుకోనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. అంతేకాదు.. పెళ్లి తేదీని సైతం వెల్లడించారు. తమ వివాహం ఆగస్టు 29న జరుగుతుందని తెలిపారు.

*** పెళ్లి తర్వాత ధన్సిక నటిస్తుంది: విశాల్**

''సాయి ధన్సిక చాలా మంచి వ్యక్తి. మేం కలిసి అద్భుతమైన జీవితాన్ని ప్రారంభించబోతున్నాం. పెళ్లి తర్వాత కూడా ఆమె నటిస్తుంది'' అని విశాల్ తెలిపారు. ''కొంతకాలం క్రితం మా మధ్య పరిచయం మొదలైంది. అది ప్రేమగా మారింది. విశాల్ ఎప్పుడూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నా'' అని ధన్సిక పేర్కొన్నారు. రజనీకాంత్ 'కబాలి'లో కీలక పాత్ర పోషించిన ధన్సిక... 'షికారు', 'అంతిమ తీర్పు', 'దక్షిణ' తదితర చిత్రాల్లో హీరోయిన్‌గా నటించారు. విశాల్ ఫలానా హీరోయిన్‌ను వివాహం చేసుకోనున్నారంటూ గతంలో పలుమార్లు రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. 'నడిగర్ సంఘం' భవన నిర్మాణం పూర్తయ్యాకే పెళ్లి చేసుకుంటానని విశాల్ ప్రకటించారు. ఇటీవల ఆ బిల్డింగ్ పూర్తయిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ''త్వరలోనే పెళ్లి చేసుకుంటా. నా



జీవిత భాగస్వామిని కనుగొన్నాను. ఇప్పటికే పెళ్లి గురించి మా మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఇది తప్పకుండా ప్రేమ వివాహమే. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తా'' అని తెలిపారు. ధన్సిక నటించిన యాక్షన్ మూవీ 'యోగీ దా' ఆడియో, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు విశాల్ అతిథిగా హాజరు కాబోతున్నారన్న ప్రకటన వెలువడంతో వారి పెళ్లిపై ప్రచారం ఊపందుకుంది. అదే వేదికపైనుంచి విశాల్ ధన్సిక అభిమానులకు శుభవార్త చెప్పారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD.
PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.